క్లుప్తంగా

ప్రజారోగ్యాన్ని కాపాడండి


మాట్లాడుతున్న జిల్లా అధికారి నారాయణ స్వామి

కూడేరు: షుగర్, బీపీ, రక్తహీనత, క్యాన్సర్ తదితర వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పించి ప్రజారోగ్యాన్ని కాపాడాలని ఎన్‌సీడీసీడీ(జాతీయ అంటుకాని, అంటువ్యాధుల, రాష్ట్రీయ బాల సురక్ష) జిల్లా అధికారి నారాయణ స్వామి సూచించారు. మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశాడే కార్యక్రమాన్ని నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల్లోని బాల బాలికలకు ఆరోగ్య పరీక్షలు చేసి ఆరోగ్య సమస్యలను గుర్తించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ సరిత, సీహెచ్‌ఓలు మోహన్ బాబు, వరలక్ష్మి, సూపర్‌వైజర్లు రవీంద్ర, వెంకటలక్ష్మమ్మ, యశోద, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

జిప్సం వాడకం తప్పనిసరి


యాటకల్లు వద్ద వేరుశనగ పంటను పరిశీలిస్తున్న కేవీకే శాస్త్రవేత్తలు

కళ్యాణదుర్గం రూరల్: వేరుశనగ పంటలో గింజ పరిమాణం పెరగాలన్నా...నూనె శాతం అధికంగా ఉండాలన్నా జిప్సం వాడకం తప్పనిసరి అని కేవీకే కో ఆర్డినేటర్ డాక్టర్ రాధాకుమారి సూచించారు. శెట్టూరు మండలంలోని యాటకల్లులో రైతు బాదపల్లెప్ప పొలంలో వేరుశనగ పంటను మంగళవారం సేద్య విభాగం శాస్త్రవేత్త డాక్టర్ మల్లికార్జునతో కలసి ఆమె పరిశీలించారు అనంతరం ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ యుగంధర్‌తో కలసి టమాట పంటను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు

పేదలకు మెరుగైన వైద్య సేవలు


108 వాహనాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

డి హీరేహాళ్(రాయదుర్గం): పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నదే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఎం.వన్నూర్‌స్వామి తెలిపారు. ముఖ్యమంత్రి తాడేపల్లిలో కొత్తగా 108 వాహనాలను ప్రారంభించడంతో మంగళవారం డి హీరేహాళ్ మండల కేంద్రానికి కొత్త వాహనం చేరుకుంది. సచివాలయాల కన్వీనర్ రాళ్ల తిమ్మారెడ్డి, వైద్యశాఖ అధికారులతో కలసి మండల కన్వీనర్ వాహనాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీనాయకులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

'కుల వివక్ష హేయం'

శెట్టూరు: దళితులకు దేవాలయంలో పూజలను తిరస్కరించడం హేయమైన చర్య అని ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి అక్కులప్ప, ఉమ్మడి జిల్లాల ఉపాధ్యక్షుడు టైలర్ వన్నూరుస్వామి అన్నారు. గురు పౌర్ణమి సందర్భంగా అంబేడ్కర్ కాలనీకి చెందిన తిమ్మరుసు తిప్పనపల్లి లోని మస్తమ్మ దేవాలయానికి వెళ్లి పూజ నిర్వహించారు. అక్కడి పూజారి లింగాయతీ నాగరాజు 'మీరు దళితులు.. దేవాలయాల్లో ప్రవేశించకూడదు' అని తిమ్మరుసును దుర్భాషలాడాడు. విషయం తెలుసుకున్న ఎమ్మార్పీఎస్ నాయకులు తిప్పనపల్లిలో ప్రధాన రహదారిపై బైఠాయించి ధర్నా చేపట్టారు. కుల వివక్ష వీడి దళితులకు ఆలయ ప్రవేశం కల్పించాలని వారు కోరారు. కార్యక్రమంలో వెట్టి తిప్పేస్వామి, బాబు, గుజ్జుల వన్నూరుస్వామి, మారెన్న , మల్లెల మహేష్, నారాయణ , విజయ్ కుమార్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ భవనానికి స్థల పరిశీలన


స్థలాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

గుమ్మఘట్ట: మండలంలోని దేవరెడ్డిపల్లిలో అంగన్‌వాడీ భవన నిర్మాణానికి మంగళవారం అధికారులు స్థలాన్ని పరిశీలించారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో అంగన్‌వాడీ భవన నిర్మాణానికి నిధులు మంజూరైనా అప్పటి ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఏనాడూ శ్రద్ధ చూపిన పాపాన పోలేదు. ఇటీవల గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి వద్ద గ్రామస్తులు అంగన్‌వాడీ భవనానికి స్థలం చూపాలని ప్రస్తావించారు. 'నాడు-నేడు' ద్వారా భవన నిర్మాణానికి రూ.16 లక్షలు మంజూరయ్యాయని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అంజినమ్మ విప్ దృష్టికి తీసుకెళ్లారు. గ్రామంలో ఎక్కడా ప్రభుత్వ స్థలం లేకపోవడంతో గ్రామానికి చెందిన రైతు రామిరెడ్డిని 5 సెంట్ల స్థలాన్ని ఇస్తానంటూ ఔన్నత్యం చాటుకున్నారు. రూ.6 లక్షల విలువచేసే స్థలం ప్రభుత్వానికి దారాధత్తం చేయడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం సూపర్‌వైజర్ అంజినమ్మ, రెవెన్యూ అధికారి ఆది, ఇంజినీరింగ్ అసిస్టెంట్ స్థలాన్ని పరిశీలించి ఎంపిక చేశారు.

ప్రజాశ్రేయస్సే సీఎం జగన్ ధ్యేయం

- ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి
- 'జగనన్న సురక్ష'కు స్పందన


రాయదుర్గం రూరల్: సర్టిఫికెట్లను పంపిణీ చేస్తున్న విప్ కాపు రామచంద్రారెడ్డి


వజ్రకరూరు: ప్రజలకు సర్టిఫికెట్లు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

రాయదుర్గం రూరల్: ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. మండలంలోని నాగిరెడ్డిపల్లిలో సర్పంచ్ గంగమ్మ అధ్యక్షతన మంగళవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై దరఖాస్తుదారులకు పలురకాల సర్టిఫికెట్లు అందజేశారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సచివాలయ, వలంటీర్ వ్యవస్థ ద్వారా గ్రామ స్వరాజ్యానికి పునాదులు వేశారన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ముఖ్యమంత్రి సుపరిపాలన అందిస్తుంటే , టీడీపీ నాయకులు మాత్రం సిగ్గు, ఎగ్గూ లేకుండా కళ్లులేని కబోదుల్లా ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టారు. మా ప్రభుత్వంలో సచివాలయ వ్యవస్థ ద్వారా సంక్షేమ పథకాలు అందిస్తుంటే , గత టీడీపీ ప్రభుత్వంలో జన్మభూమి కమిటీలు దోపిడీకి పాల్పడ్డాయన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు 11 రకాల సేవలు ఉచితంగా అందిస్తున్నామన్నారు. అనుక్షణం ప్రజా సంక్షేమం గురించి ఆలోచిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మరో మారు ఆశీర్వదించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కొండయ్య, డిప్యూటీ తహసీల్దార్ సురేష్ బాబు, వైఎస్సార్‌సీపీ నాయకులు శివారెడ్డి, ముక్కణ్ణ, మండల సచివాలయాల కన్వీనర్ గొల్ల మురహరి, మాజీ వైస్ ఎంపీపీ బాబులు, మాజీ సర్పంచ్ బొజ్జప్ప, ధనుంజయ , పంచాయతీ కార్యదర్శి కొల్లప్ప, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు. అలాగే మండలంలోని మల్లాపురంలో సర్పంచ్ వెంకటమ్మ అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ మారుతి, పంచాయతీ కార్యదర్శి హేమంత్ రాజు, వైఎస్సార్‌సీపీ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మంచిని ఓర్వలేకపోతున్నారు

వజ్రకరూరు: ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌హన్‌రెడ్డి ప్రజలకు చేస్తున్న మంచిని చూసి ఓర్వ లేక ప్రతిపక్షాలు, ఎల్లోమీడియా బరితెగించి దుష్ప్రచారం చేస్తున్నాయని, అయినా ప్రజలు పట్టించుకోవడంలేదని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో సర్పంచు మోనాలిసా అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం ఏర్పాటుచే శారు. కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డితోపాటు జిల్లా అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ టి.రాజశేఖర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్‌రెడ్డి, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి వెంకటరెడ్డి హాజరయ్యారు. ముందుగా జగనన్న సురక్ష క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం రెండు గ్రామ సచివాలయాల పరిధిలో 810 మందికి 11 రకాల సర్టిఫికెట్లను మాజీ ఎమ్మెల్యే అందజేశారు. ఆయన మాట్లాడుతూ ప్రతిపక్షాలు,ఎల్లోమీడియా ఎన్ని కుయుక్తులు పన్నినా ఈ రాష్ట్రానికి మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అవుతారని, ఇదేవిషయాన్ని టైమ్స్‌నౌ సర్వే స్పష్టం చేసిందన్నారు. ప్రజాసంక్షేమమే లక్ష్యం గా పని చేస్తున్న సీఎం వైఎస్.జగన్‌కు ప్రజలు అండగా నిలవాలని కోరారు.

ముఖ్యమంత్రి పర్యటనను జయప్రదం చేయండి

ఈ నెల 8న రైతు దినోత్సవాన్ని పురస్కరించుకుని కళ్యాణదుర్గం నియోజకవర్గానికి విచ్చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనను జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి మండల ప్రజలను కోరారు. ముఖ్యమంత్రి పర్యటనలో రైతులకు పంటల బీమాను అందజేస్తారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రమావత్‌దేవి, వైస్ ఎంపీపీలు సుశీలారాణి, సుంకమ్మ, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ సుశీలమ్మ, జేసీఎస్ మండల కన్వీనర్ రాచన్నగౌడ్, ఉపాధ్యక్షుడు ఉస్మాన్, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు నల్లబోతుల రాజు, ఎంపీటీసీలు ఫిరోజ్ భాను, నాగలక్ష్మి, ఎఫ్‌పీఓ చైర్మన్ అమర్‌నాథ్, ఆలయ కమిటీ చైర్మన్ వెంకటేశ్వరరెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు రాకెట్ల బాబు, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కిరణ్‌కుమార్, వెంకటాంపల్లి సర్పంచు కమలమ్మ, తహసీల్దార్ అనిల్‌కుమార్, ఎంపీడీఓ విజయలలిత, గ్రా మ కార్యదర్శి శ్రీధర్‌రావు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, అధికారులు పాల్గొన్నారు.

'జగనన్న సురక్ష' పేదలకు వరం

ఉరవకొండ/ఉరవకొండ రూరల్: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష పథకం పేదలకు వరమని మండల ప్రత్యేక అధికారిణి బీసీ వెల్ఫేర్ డీడీ కుష్బుకొఠారి, ఎంపీపీ చందా చంద్రమ్మ, జెడ్పీటీసీ ఏసీ పార్వతమ్మ, వైస్ ఎంపీపీలు వై.శ్రీనాథ్‌రెడ్డి, నరసింహులు, కమ్మ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ తేజోనాథ్, పెన్నహోబిలం మాజీ చైర్మన్ అశోక్ అన్నారు. మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం రాకెట్ల, ఆమిద్యాల గ్రామాల్లో నిర్వహించారు. కార్యక్రమంలోఎంబీసీ కార్పోరేషన్ డైరెక్టర్ వెంకటేష్, రాకెట్ల సర్పంచ్ శివమ్మ, ఎంపీడీఓ చంద్రమౌళి, డిప్యూటీ తహసీల్దార్ గురుప్రసాద్, పార్టీ నాయకులు వడ్ల షేక్షావలి, ఆసీఫ్,వడ్డే ఆంజినేయులు పాల్గొన్నారు.

బెళుగుప్ప: ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారునికి కూడా సంక్షేమ పథకాలు తప్పకుండా అందాలనే లక్ష్యంతో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని తీసుకువచ్చిందని ఎంపీపీల సంఘం జిల్లా అధ్యక్షుడు పెద్దన్న, జెడ్పీటీసీ సభ్యురాలు మమత, సహకార సంఘ అధ్యక్షుడు శివలింగప్ప అన్నారు. మంగళవారం మండలంలోని బెళుగుప్ప-1 సచివాలయం, రామసాగరం సచివాలయాల్లో జగనన్న సురక్ష కార్యక్రమం ఎంపీడీఓ రామచంద్ర, తహసీల్దార్ ఓబుళేసు ఆధ్వర్యంలో నిర్వహించారు.

రాయదుర్గం రూరల్: మండలంలోని ఆవులదట్ల గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, గృహ సారథులు, నాయకులు పాల్గొన్నారు.

గుమ్మఘట్ట: 75 వీరాపురం గ్రామానికి గత నాలుగు సంవత్సరాల కాలంలో రూ.4.3 కోట్లు వచ్చినట్లు జెడ్పీటీసీ సభ్యుడు పీఎస్ మహేష్, నోడల్ అధికారి శంకర్ తెలిపారు. మండలంలోని 75వీరాపురం గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ నాగరాజు, ఎంపీపీ భవాని, ఎంపీడీఓ నరసింహమూర్తి, తహసీల్దార్ బ్రహ్మయ్య, డిప్యూటీ తహసీల్దార్ రఘు,నాయకులు రవి, ఎర్రిస్వామి,రుద్రరెడ్డి, గోపాల్ పాల్గొన్నారు.

బొమ్మనహాళ్: మండలంలోని కురువల్లిలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీఓ షకీలాబేగం, సర్పంచ్‌లు ప్రభావతి, ఆంజినేయులు, ఈఓపీఆర్‌డీ విజయమ్మ, ఎంపీటీసీ వెంకటేశులు, తదితరులు పాల్గొన్నారు.

డి హీరేహాళ్(రాయదుర్గం): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన జగనన్న సురక్షతో అర్హులందరికీ మేలు చేకూరనుందని మార్కెట్‌యార్డ్ చైర్మెన్ బోజరాజ్‌నాయక్, పార్టీ మండల కన్వీనర్ ఎం.వన్నూర్‌స్వామి, సచివాలయాల కన్వీనర్ రాళ్ల తిమ్మారెడ్డి అన్నారు. డి హీరేహాళ్ మండలంలోని ఓబుళాపురం, డి హీరేహాళ్ లో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. సర్పంచులు మల్లికార్జున, లక్ష్మి, శ్రీనివాస్‌రెడ్డి, పరమేశ్వర, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ బలరాముడు, వైస్ ఎంపీపీ లింగన్న, నాయకులు సింగాడి జగదీష్, రహంతుల్లా, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

కణేకల్లు: కణేకల్లు-4 గ్రామ సచివాలయ ఆవరణంలో జగనన్న సురక్ష పథకం ద్వారా లబ్ధిదారులకు వివిధ రకాల సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ రజాక్‌వలీ, ఎంపీడీఓ శ్రీనివాసులు, సర్పంచు నిర్మల, ఈఓఆర్‌డీ గూడెన్న, పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ప్రసాద్, మండల జేఏసీ కన్వీనర్ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

కంబదూరు: మండలంలోని ఒంటారెడ్డిపలి, అండేపల్లిలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర జానపద, సృజనాత్మక అకాడమీ డైరెక్టర్ బాబురెడ్డి, బీసీ, రైతు విభాగాల జిల్లా ప్రధాన కార్యదర్శులు గోవిండ్, నీలి శంకరప్ప, పార్టీ మండల కన్వీనర్ బాలరాజు, వైస్ ఎంపీపీ బీమేష్,మండల సచివాలయ కన్వీనర్ సాకే గంగాధర్,తహసీల్దార్ నయాజ్ అహ్మద్, ఎంపీడీఓ సుధాకర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మసముద్రం: మండలంలోని భైరవానితిప్పలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీఓ దాసా నాయక్, సర్పంచ్ మంజునాథ, ఎంపీటీసీ నగేష్, మాజీ ఎంపీటీసీ లోకేష్ పాల్గొన్నారు.

శెట్టూరు: మండలంలోని కై రేవులో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమంలో ఎంపీడీఓ మైథిలి, సర్పంచ్ లక్ష్మీదేవి, సింగిల్‌విండో డైరెక్టర్ గొర్ల గంగాధర, ఈఓఆర్డీ రఘురామారావ్ , ఎంఈఓ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు 'గడప గడపకూ మన ప్రభుత్వం'

బొమ్మనహాళ్/గుమ్మఘట్ట: బొమ్మనహాళ్ మండలంలోని గోనేహాళ్‌లో బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం నిర్వహించనున్నట్లు మండల కన్వీనర్ కె. ఈశ్వరరెడ్డి తెలిపారు. అలాగే ఉదయం 9.30 గంటలకు శ్రీరంగాపురం-గొనూరు గ్రామానికి రూ.2.30 కోట్లతో వేసిన తారు రోడ్డును విప్ ప్రారంభిస్తారన్నారు. అలాగే గుమ్మఘట్ట మండలంలోని ఎస్.కొత్తపల్లిలో విప్ కాపు రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ నరసింహమూర్తి తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు హాజరు కావాలన్నారు.

ఉరవకొండ: విడపనకల్లు మండలంలోని కరకముక్కల గ్రామంలో బుధవారం ఉదయం 9గంటలకు మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ శ్రీనివాసులు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు హాజరు కావాలన్నారు.

వృత్తి భద్రత కల్పించాలి

రాయదుర్గంటౌన్: రేషన్ డీలర్లకు వృత్తి భద్రత కల్పించి కుటుంబాలను ఆదుకోవాలని జిల్లా రేషన్ డీలర్ల అసోసియేషన్ నాగిరెడ్డి కోరారు. ఈ నెల 24న విజయవాడలో జరిగే రేషన్ డీలర్ల రాష్ట్ర స్థాయి బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం రాయదుర్గంలోని వేణుగోపాలస్వామి కల్యాణ మంటపంలో రాయదుర్గం, గుమ్మఘట్ట మండల డీలర్లతో సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు.

మార్కెట్‌యార్డును పూర్తి చేస్తాం

కణేకల్లు: కణేకల్లు శివారులో అసంపూర్తిగా నిలిచిపోయిన సబ్ మార్కెట్‌యార్డు పనులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకొంటామని రాయదుర్గం మార్కెట్ యార్డు ఛేర్మన్ భోజరాజనాయక్ అన్నారు. టీడీపీ హయాంలో అరకొర పనులతో అర్థాంతరంగా ఆగిపోయిన సబ్‌మార్కెట్‌యార్డు పనులను కార్యదర్శి కె.సునీత, తహసీల్దార్ రజాక్‌వలీ, వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ టి.కేశవరెడ్డితో కలిసి మంగళవారం ఆయన పరిశీలించారు. దారి సమస్య పరిష్కారమైన వెంటనే గోదాముల పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. విప్ కాపు రామచంద్రారెడ్డితో చర్చించి ప్రభుత్వం నుంచి అవసరమైన నిధులు మంజూరు చేయించేలా కృషి చేస్తామన్నారు.

మద్యం అక్రమ రవాణాపై నిఘా

కంబదూరు: మద్యం అక్రమ రవాణాను అరికట్టాలని సెబ్ పోలీసులను ఆ విభాగం అడిషనల్ ఎస్పీ రామకృష్ణ ఆదేశించారు. మంగళవారం కంబదూరులోని సెబ్ పోలీస్ స్టేషన్‌ను ఆయన తనిఖీ చేశారు. కుందుర్పి, శెట్టూరు మండలాలు కర్ణాటక సరిహద్దులో ఉండడంతో నిత్యం అప్రమత్తంగా ఉంటూ కర్ణాటక మద్యం అక్రమ చొరబాటును అరికట్టాలని సూచించారు. కార్యక్రమంలో సెబ్ సీఐ మొహిద్దీన్ బాషా, సివిల్ ఎస్ఐ రాజేష్, సిబ్బంది పాల్గొన్నారు.

పారదర్శకంగా పథకాలు అందిస్తున్నాం


గుమ్మఘట్ట: దేవరెడ్డిపల్లిలో సంక్షేమ పథకాల బుక్‌లెట్‌లను అందిస్తున్న ప్రభుత్వ విప్ కాపు


కూడేరు: కమ్మూరులో సంక్షేమ బుక్‌లెట్‌ను అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి

గుమ్మఘట్ట: ప్రభుత్వ సంక్షేమ పథకాలను పారదర్శకంగా అందిస్తున్నామని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. మండలంలోని దేవరెడ్డిపల్లిలో మంగళవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. విప్ ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేశారు. పేదల సంక్షేమమే ధ్యేయం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారన్నారు. 2024 ఎన్నికల్లో ప్రజలు టీడీపీని బంగాళాఖాతంలో కలుపడం ఖాయమన్నారు. 2014 ఎన్నికల్లో సాధ్యం కాని హామీలిచ్చి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చాక మేనిఫెస్టోను మడతపెట్టిన నీచుడు చంద్రబాబు అని మండిపడ్డారు. గ్రామాల్లో తారురోడ్లు, సీసీ రోడ్లు, సచివాలయాలు, ఆర్బీకేలు, విలేజ్ హెల్త్ సెంటర్లు, శీతల గిడ్డంగులు, 'నాడు-నేడు' ద్వారా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారిపోతుంటే టీడీపీ నాయకులు ఓర్వలేక ప్రభుత్వం బురద జల్లడం విడ్డూరంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నరసింహమూర్తి, ఈఓఆర్డీ సురేశ్‌బాబు, జెడ్పీటీసీ సభ్యుడు పీఎస్ మహేష్, ఎంపీపీ భవాని, వైఎస్సార్సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి ఉపేంద్రరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, సర్పంచులు అనిల్, కోట్ల ఉమేష్, ఎర్రిస్వామిరెడ్డి ఎంపీటీసీలు ఈరన్న, గోవింద, కాంట్రాక్టర్ కొత్తపల్లి సత్యనారాయణరెడ్డి, దేవరెడ్డిపల్లి రామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బీటీపీ గోవిందు, సచివాలయాల మండల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, నాయకులు సత్యనారాయణరెడ్డి, గొల్లవెంకటేశులు, మోహన్‌రెడ్డి, బేలోడు రామాంజినేయులు, కె.ఎం. రాజు తదితరులు పాల్గొన్నారు.

కమ్మూరులో రూ.3 కోట్లతో తారు, సీసీ రోడ్ల ఏర్పాటు

కూడేరు: కమ్మూరు గ్రామానికి రోడ్డు మార్గం సరిగా ఉండేది కాదు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చాక సుమారు రూ.80 లక్షల వ్యయంతో తారు రోడ్డ , వీధుల్లో సుమారు రూ.2.2 కోట్లతో 17 సిమెంట్ రోడ్లు ఏర్పాటు చేయడంతోపాటు సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు సుమారు రూ.12 కోట్ల లబ్ధి చేకూర్చామని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కమ్మూరులో నిర్వహించిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఆయన డ్వాక్రా మహిళల ఆధ్వర్యంలో సీఎం జగన్ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలను తెలుసుకుంటే సంక్షేమ పథకాల ద్వారా పొందిన లబ్ధి గురించి వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ చిన్న రంగారెడ్డి, ఎంపీపీ నారాయణరెడ్డి, వైస్ ఎంపీపీలు దేవా, సుబ్బమ్మ, వైఎస్సార్ సీపీ నేతలు సంగప్ప, రామకృష్ణ, సుబ్బారెడ్డి, వన్నూరప్ప, నారాయణస్వామి, బైరెడ్డి రామచంద్రారెడ్డి , తుప్పటి హరీష్, నిర్మలమ్మ, హనుమంత రెడ్డి, మదన్‌మోహన్ రెడ్డి, రమేష్, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, మండల అధికారులు పాల్గొన్నారు.

కళ్లుండీ చూడలేని కబోదులు ప్రతి పక్షనేతలు

కళ్లుండి చూడలేని కబోదులుగా రాష్ట్ర ప్రతి పక్షనేతలు, పచ్చ పత్రికలు మారాయ మాజీ ఎమ్మెల్యే దుయ్యపట్టారు. మంగళవారం కమ్మూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందజేస్తుంటే టీడీపీ వాళ్లే ఎక్కువగా లబ్ధి పొందుతున్నారన్నారు. అయినా చంద్రబాబు, పచ్చ పత్రికలు రోజూ ప్రభుత్వంపై బురద జల్లుతూ అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రతిపక్షాలు, పచ్చ పత్రికలు ఎన్ని కుట్రలు పన్నినా ప్రజాదరణ కల్గిన సీఎం జగన్‌ను, వైఎస్సార్ సీపీని ఏమీ చేయలేరన్నారు.

నేడు 'జగనన్న సురక్ష'

రాయదుర్గంటౌన్: పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణంలో 8, 9, 10వ సచివాలయంలో జగనన్న సురక్ష శిబిరం నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ దివాకర్‌రెడ్డి మంగళవారం తెలిపారు. బుధవారం ఉదయం 9.30 గంటలకు నిర్వహించే కార్యక్రమానికి విప్ కాపు రామచంద్రారెడ్డి హాజరై సర్టిఫికెట్లు పంపిణీ చేస్తారన్నారు.

జగనన్న కాలనీలో తాగునీటి పైప్‌లైన్ పనులు

ఉరవకొండ: మండలంలోని నెరిమెట్ల జగనన్న లేఅవుట్‌లో తాగునీటి కొళాయి కనెక్షన్ కోసం మంగళవారం పనులను ప్రారంభించారు. పనులను సర్పంచ్ యోగేంద్రరెడ్డి, పంచాయతీ కార్యదర్శి వణికేరి మహేష్ పర్యవేక్షించారు.

అభివృద్ధిపై చర్చకు రావాలి

వజ్రకరూరు: చాబాల గ్రామంలో జరిగిన అభివృద్ధిపై దమ్ము ధైర్యం ఉంటే తెలుగుదేశం పార్టీ నాయకులు చర్చకు రావాలని సర్పంచు మల్లెల జగదీష్, మాజీ వైస్ ఎంపీపీ నారా యణప్ప, వైఎస్సార్‌సీపీ యూత్ విభాగం మండల అధ్యక్షుడు గోవర్ధన్ సవాల్ విసిరారు.మంగళవారం మండలంలోని చాబాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి ప్రజల్లో ఆదరణ తగ్గుతుండటంతో ఉనికి కోసమే పంటల బీమా పేరుతో ఆ పార్టీ నాయకులు ధర్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. టీడీపీ అధినేత చంద్రబాబు రుణమాఫీ పేరుతో రైతులను నిలువునా మోసం చేశారన్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామంలో కోట్లాది రూపాయాలతో అభివృద్ధి పనులు పూర్తయ్యాయన్నారు ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ పార్ట్‌టైం ఎమ్మెల్యేగా ప్రజలు గుర్తిస్తున్నారన్నారు. ఆయన ఎమ్మెల్యేగా గెలిచి నాలుగుసంవత్సరాలు గడుస్తున్నా ఏ రోజూ ప్రజా సమస్యలకోసం రోడ్డెక్కిన పాపానపోలేదన్నారు. మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి గ్రామాభివృద్ధి కోసం కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో గ్రామ సచివాలయ కన్వీనర్ రామచంద్ర, ఎంపీటీసీ పెన్నోబుళేసు, వైఎస్సార్‌సీపీ నాయకులు మారెన్న, చక్రి , మురళి, నాగేంద్ర, విజయ్ మోహన్, వన్నురుస్వామి, చలపతి తదితరులు పాల్గొన్నారు.

సీఎం పర్యటన విజయవంతం చేయండి


మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు శ్రీచరణ్

కంబదూరు/బ్రహ్మసముద్రం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని మంత్రి ఉషశ్రీచరణ్ భర్త శ్రీచరణ్ పిలుపునిచ్చారు. కంబదూరు మండల కేంద్రంలోని మల్లీశ్వరస్వామి ఆలయంలో మంగళవారం నిర్వహించిన నాయకులు, కార్యకర్తలు, సచివాలయ కన్వీ నర్లు, గృహసారథుల సమావేశం నిర్వహించారు ఆయన మాట్లాడుతూ కళ్యాణదుర్గంలో ఈ నెల 8న దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా నిర్వహించే రైతు దినోత్సవ కార్యక్రమానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హాజరవుతాన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర జానపద,'సృజనాత్మక అకాడమీ డైరెక్టర్ బాబురెడ్డి, జెడ్పీటీసీ గుద్దెళ్ల నాగరాజు, బీసీ, రైతు విభాగాల జిల్లా ప్రధాన కార్యదర్శులు గోవింద్, నీలి శంకరప్ప, పార్టీ మండల కన్వీనర్ బాలరాజు, సచివాలయ కన్వీనర్ సాకే గంగాధర్, వైస్ ఎంపీపీ బీమేష్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు. అలాగే బ్రహ్మసముద్రం మండల కేంద్రంలోని సర్పంచ్ వ్యవసాయ క్షేత్రంలో వైఎస్సార్‌సీపీ నాయకులు , కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. మంత్రి ఉష శ్రీచరణ్ భర్తశ్రీ చరణ్, జెడ్పీటీసీ ప్రభావతి, ఎంపీపీ చందరశేఖర్ రెడ్డి, మండల కన్వీనర్ బసవరాజు, సింగిల్‌విండో అధ్యక్షుడు రామాంజనేయులు, వీరశైవ లింగాయత్ డైరెక్టర్ ప్రసాద్‌రెడ్డి, ప్రచార కమిటీ కార్యదర్శి అశోక్ రెడ్డి, సర్పంచ్ పూజ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ నాయకుడి మృతికి నివాళి

కళ్యాణదుర్గం: పట్టణానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు అగ్రహారం శ్రీనివాసులు మృతికి మంత్రి ఉషశ్రీచరణ్ భర్త శ్రీచరణ్ నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు తిరుమల వెంకటేశులు, కో ఆప్షన్ సభ్యుడు అఫ్జల్, షేక్షావలి, రాము, హబీబ్, శ్రీకాంత్, ఉమేష్‌రెడ్డి, నరేష్ పాల్గొన్నారు.

పరామర్శ

కంబదూరు: ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త హరిజన రమేష్‌ను మంత్రి ఉషశ్రీచరణ్ భర్త శ్రీచరణ్ పరామర్శించి ఆర్థిక సాయం చేశాడు. మంగళవారం ఆయన మండలంలోని జెక్కిరెడ్డిపల్లిలోని రమేష్ ఇంటికి వెళ్లి రూ.20 వేలు అందజేసి, అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం


పోస్టర్లు విడుదల చేస్తున్న వన్నూర్‌బి, ప్రణయ్‌రెడ్డి

ఉరవకొండ: మైనార్టీల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, నాలుగేళ్లలో మైనార్టీల కోసం అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేపట్టారని హర్ దిల్ మే వైఎస్సాఆర్ హమ్ సబ్ జగన్‌కే సాథ్ కార్యక్రమ నియోజకవర్గ ప్రత్యేక పరిశీలకురాలు గుత్తి మున్సిపల్ చైర్‌పర్సన్ డి.వన్నూర్‌బి, పార్టీ యువజన విభాగం జోనల్ చైర్మన్ వై.ప్రణయ్‌రెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో పార్టీ మైనార్టీ నాయకులతో వారు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా హర్ దిల్ మే వైఎస్సాఆర్ హమ్ సబ్ జగన్‌కే సాథ్ కార్యక్రమ పోస్టర్లను విడుదలచేశారు. అనంతరం పట్టణంలోని పలు మసీదుల వద్దకు వెళ్లి ముతవల్లి, మౌజన్లు, మతపెద్దలతో సమావేశమయ్యారు. మసీదుల్లో మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. కార్యక్రమంలో వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ మీరంబాషా, ఉరవకొండ పీఏసీఎస్ చైర్మన్ వడ్ల షేక్షావలి, జేసీఎస్ కన్వీనర్ ఆసీఫ్, కోఆప్షన్ సభ్యులు పామిడి సలీం, నాయకులు జిలాన్, వడ్లసలీం, రఫీక్, తాజు, శర్మాస్, అబ్దుల్లా, వన్నూర్‌సాబ్, పామిడిజాకీర్, షాకీర్, షంషద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

పెన్నహోబిలంలో వేలం రేపు

ఉరవకొండ రూరల్: మండలంలోని పెన్నహోబిలం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో గురువారం టెంకాయలు, కొబ్బరి చిప్పలు, తలనీలాలు, పాత్ర సామన్లు బాడుగకు ఇవ్వడానికి, కలగలపు బియ్యం, బేడలు విక్రయానికి ఆలయ ఆవరణంలో బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఈఓ కె. విజయ్‌కుమార్ మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న వారు సంవత్సరం కాలానికి సంబంధించి తలనీలాలు, టెంకాయలు, కొబ్బరి చిప్పలు, పాత్ర సామాన్లకు రూ.లక్ష డిపాజిట్ చెల్లించి గురువారం ఉదయం 10 గంటలకు నిర్వహించే వేలంలో పాల్గొనాలన్నారు. అలాగే కలగలపు బియ్యం , బేడలు కొనడానికి రూ. 10 వేలు డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాలన్నారు.

బహిరంగ ప్రజావేదిక రేపు

రాయదుర్గం రూరల్: మండలపరిషత్ కార్యాలయ ఆవరణలో ఈనెల 6న 2022 ఏప్రిల్ నుంచి 2023 మార్చి వరకు జరిగిన ఉపాధి పనులపై బహిరంగ ప్రజావేదిక నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ కొండయ్య మంగళవారం ఓ ప్రకటనలో పేరఒకన్నారు. 17వ విడత సామాజిక తనిఖీల్లో భాగంగా పనుల పరిశీలన అనంతరం గతనెల 28 నుంచి జూలై 4 వరకూ ఆయా గ్రామ పంచాయితీల్లో గ్రామసభలు నిర్వహించామన్నారు. సామాజిక తనిఖీల అనంతరం బహిరంగ ప్రజావేదిక నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. గురువారం ఉదయం 10 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరు కావాలని ఆయన కోరారు.

రోడ్డు ప్రమాదంలో దంపతులకు గాయాలు

కళ్యాణదుర్గం: కళ్యాణదుర్గం- గుండ్లపల్లి గ్రామాల మధ్య మంగళవారం ఉదయం రాయదుర్గం వైపు నుంచి కళ్యాణదుర్గం వస్తున్న బైకును ఆటో ఢీ కొంది. ప్రమాదంలో దంపతులు గాయపడ్డారు. మడకశిర మండలం కొత్తాలం గ్రామానికి చెందిన భాస్కరప్ప, రంగమ్మ దంపతులు ద్విచక్ర వాహనంలో రాయదుర్గంలోని బంధువుల ఇంటికి వచ్చారు. మంగళవారం ఉదయం స్వగ్రామానికి తిరుగు ప్రయాణమయ్యారు. గుండ్లపల్లి వద్దకు రాగానే ఎదురుగా వస్తున్న ఆటో బైకును ఢీకొంది. ఘటనలో దంపతులు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు 108 వాహనంలో కళ్యాణదుర్గం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. రంగమ్మ తలకు బలమైన గాయాలు కావడంతో మెరుగైన వైద్యం కోసం అనంతపురానికి తరలించారు. బెళుగుప్ప పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

వ్యక్తికి గాయాలు

కళ్యాణదుర్గం: మండలంలోని లక్ష్మీపురం గ్రామ సమీపంలో కుక్క అడ్డు వచ్చి ద్విచక్రవాహన దారుడు బోల్తా పడ్డాడు. కంబదూరు మండలం కె.రాంపురం గ్రామానికి చెందిన చాకలి వెంకటేశులు మంగళవారాం వ్యక్తిగత పని నిమిత్తం కళ్యాణదుర్గానికి వచ్చాడు. తిరుగు ప్రయాణంలో లక్ష్మీపురం వద్ద కుక్క అడ్డు రావడంతో బైకు అదుపు తప్పి కిందపడ్డాడు. దీంతో వెంకటేశులుకు గాయాలయ్యాయి. స్థానికులు అతడిని కళ్యాణదుర్గం ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

పోటాపోటీగా రాష్ట్రస్థాయి భజన పోటీలు

బెళుగుప్ప: మండలంలోని నక్కలపల్లి షిరిడీసాయి ఆలయంలో గురుపౌర్ణమి సందర్భంగా రాష్ట్రస్థాయి భజన పోటీలను సోమవారం రాత్రి నిర్వహించారు. మొత్తం 21 భజన బృందాలు పాల్గొన్న పోటీల్లో నువ్వా నేనా అన్నట్టు భజన పోటీలు సాగాయి. అనంతరం విజేతలకు బహుమతులందజేశారు.